క్లుప్తంగా

ప్రకృతి సాగుపై అవగాహన



సిరశపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రీనివాస్

పెదబయలు: ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎ.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గలగండ పంచాయతీ సిరశపల్లి గ్రామంలో మేలైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులకు బదులు కషాయాలు తయారుచేసుకొని వినియోగించాలన్నారు. వరి నాట్లు వేసే ముందు బీజామృతంతో నారు శుద్ధి చేయించి లైన్ పద్ధతిలో వరి నాట్లు వేయించారు. సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు వస్తాయని, తద్వారా రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. రసాయనాలు, ఎరువుల వినియోగంతో భూసారం దెబ్బతింటోందని, పంటల దిగుబడి తగ్గిపోతోందన్నారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల వస్తువులతో చేసిన కషాయాలను వినియోగించాలని సూచించారు. సాగాగ్ చిరుధాన్యాల చెక్కెళ్ల సంఘం, వ్యవసాయ శాఖ సిబ్బంది జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ పనులు ప్రారంభం



ప్రహరీ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నాయకులు

హుకుంపేట: మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద ఖాళీ ఉన్న స్థలంలో ప్రహరీ నిర్మాణ పనులకు జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులు రూ.4లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మించనున్నట్టు చెప్పారు. సర్పంచ్‌లు సమిడ వెంకటపూర్ణిమ, సీదరి సాంబ, చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు చినసత్యం, డాక్టర్ వైఎస్ఆర్, టీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు తెడబారికి సురేష్‌కుమార్, వైస్ సర్పంచ్ గోవింద్, నాయకులు అనిల్, మురళి, వెంకట్, హౌసింగ్ జేఈఈ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంతోషం జగనన్న లక్ష్యం



గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, నేతలు



బొడ్డాపుట్టులో గిరిజనులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నేతలు

- గడప గడపకు విశేష స్పందన
- ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, పాల్గుణకు ఘన స్వాగతం

కొయ్యూరు: గిరిజన గ్రామాల అభివృద్ధే జగనన్న ధ్యేయమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. కొమ్మిక పంచాయతీలో బొర్రంపేట, కొప్పుకొండ, కొత్త బొర్రంపేట, కొత్త తుమ్మలబంధ, కర్నికపాలెం, డేగలపాలెం గ్రామాల్లో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 421 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ఇంటింటా సంతోషం అందించడమే సీఎం జగనన్న లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతుందన్నారు. ఇందులో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొత్తం 421 గడపలను సందర్శించారు.కొత్త బొర్రంపేట, తుమ్మలబందలకు సీసీ రోడ్లను ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె అనేక మందిని అడిగి సమస్యలను తెలుసుకున్నారు.వాటి పరిష్కారంకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన అందరికీ కూడా సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రజలకు అండగా ఉంటున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు గ్రామల్లో నెలకొన్న సమస్యలను స్థానికులు ప్రస్తావించగా తక్షణమే వాటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు. ఎంపీడీ బడుగు రమేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, ఎంపీటీసీ సభ్యురాలు కమటం అర్జమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలు, మండల కన్వీనర్ బండి సుధాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆర్.ముసిలినాయుడు, సర్పంచ్‌లు సెగ్గే నూకరాజు, సోమన్నదొర, పాట్టిక శ్రీను, చందు, నాయకుడు సత్యనారాయణ, వైస్ సర్పంచ్ వనంబాబు, ఎంపీటీసీలు అప్పారావు, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

శివారు గ్రామల సైతం అభివృద్ధి బాట

హుకుంపేట: అరుకు నియోజకవర్గంలో శివారు గ్రామల సైతం అభివృద్ధి బాటలో దూసుకుపోతున్నాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తడిగిరి పంచాయితీ బొడ్డాపుట్టు, మెరకచింత, ముళ్లమెట్ట, అల్లంపుట్టు గ్రామాల్లోని 130 గడపలను ఆయన సందర్శించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. గ్రామాల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించిందన్నారు. కామయ్యపేట రోడ్డు మరమ్మతు కోసం స్థానికులు తెలియజేయగా, ఆయన తక్షణమే స్పందించారు. వారం రోజుల వ్యవధిలో రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సివేరి కొండలరావు, సర్పంచ్‌లు పెనుమల రంజిత్, సీదరి సాంబ, ఎంపీటీసీ సభ్యులు పరదాని భీమలింగేశ్వరరావు, కొర్ర నాగరాజు, నాయకులు భూషణ్, రమేష్,కామరాజు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లపై తప్పుడు వ్యాఖ్యలు తగదు



లక్ష్మణ్

జి.మాడుగుల: ప్రజలకు నిస్వార్థంగా, నిత్యం సేవలందిస్తున్న గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తప్పుడు వ్యాఖ్యలు చేయడం తగదని సోషల్ మీడియా పాడేరు నియోజవర్గం కన్వీనర్ సాగేని లక్ష్మణ్ అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ లబ్ధిదారులకు సేవలందిస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ విమర్శలు చేయడం దారుణమన్నారు. ఆయనపై కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్లు, సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వంపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్న ప్రతిపక్షాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



వనభసింగి పాఠశాల ఆవరణలో పడిన చెట్టు కొమ్మలు

ముంచంగిపుట్టు: మండలంలోని వనభసింగి పంచాయతీ కేంద్రంలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలలో విద్యార్థులకు త్రుటిలో ప్రమాదం తప్పింది. గురువారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేసేందుకు పాఠశాల బయటకు వచ్చారు.

అదే సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో పాఠశాల ఆవరణలో ఉన్న భారీ చెట్టు కొమ్మ కింద పడింది. ఆ సమయంలో విద్యార్థులు అక్కడ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు చెట్టు కొమ్మను తొలగించారు. పాఠశాల ఆవరణలో ప్రమాదకరం ఉన్న చెట్లను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

క్షతగాత్రులకు సాయం



కాకినాడలోని జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న యువకులను పరామర్శించిన సభ్యులు

రంపచోడవరం: ఆపదలో ఉన్న వారికి సహాయం చేసేందుకు ఆదివాసీ సంరక్షణ సమితి ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని కన్వీనర్ కారం సీతారామన్నదొర(ఢిల్లీబాబు) అన్నారు. ఇటీవల పెద్దగెద్దాడ వద్ద లారీ ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన యువకులు రవితేజరెడ్డి, రాజారావులను సమితి సభ్యులు గురువారం పరామర్శించారు. ఈ మేరకు చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అత్యవసరంగా కావాల్సిన బి-పాజిటివ్ రక్తాన్ని ఏర్పాటు చేశారు. క్షతగాత్రులకు అవసరమైన ఆహార పదార్థాలు, ఇతర వస్తువులను అందజేశారు. కాకినాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ హేమలతతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

అర్హులను ఓటర్లుగా నమోదు చేయాలి



డుంబ్రిగుడలోని సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నాగమ్మ



ముంచంగిపుట్టులో బీఎల్‌వోలకు సూచనలిస్తున్న తహసీల్దార్ నర్సమ్మ



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న తహసీల్దార్ సుబ్రహ్మణ్యాచారి

డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వో (బూత్ లెవల్ ఆఫీసర్లు)లతో తహసీల్దార్ నాగమ్మ గురువారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. పంచాయతీలో పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ సర్వే చేసి డోర్ నంబర్లు, ఇతర వివరాలతో పాటు మృతుల వివరాలను సేకరించి, జాబితాలో సరిచేయాలన్నారు. డబుల్ ఎంట్రీలు ఉన్న వాటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో 23 పంచాయతీల్లో శుక్రవారం నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు ఓటర్ల నమోదు సర్వే నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ నర్సమ్మ చెప్పారు. వివిధ రాజకీయపార్టీల నాయకులతో ఆమె గురువారం సమావేశం నిర్వహించారు. ఓటర్ల నమోదు విధివిధాలపై అవగాహన కల్పించారు.వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఆర్ఐ రవికుమార్, పలు పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో బీఎల్‌వోలతో తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి గురువారం సమావేశం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల సర్వేను పక్కాగా, నిస్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటరు కార్డులో మార్పులు, చేర్పులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కూడా హాజరయ్యారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



ఎంపీడీవో కుమార్, మలేరియా యూనిట్ అధికారి బాబూరావుతో చర్చిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

అనంతగిరి: మండలంలోని దోమల నివారణకు సంబంధించి చేపట్టనున్న ఫాగింగ్ పనులపై ఎంపీడీవో కుమార్, మలేరియా యూనిట్ అధికారి బాబూరావుతో కలిసి ఎంపీపీ శెట్టి నీలవేణి గురువారం చర్చించారు. మండలంలోని మొదటి విడతలో పిచికారీ పనులు పూర్తి చేశామని, రెండో విడత పిచికారీ పనులు ప్రస్తుతం సాగుతున్నాయని యూనిట్ అధికారి బాబూరావు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. హైరిస్క్ గ్రామాల్లో పిచికారీ పనులు విస్తృతంగా చేయాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. వర్షకాలం కావడంతో దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఫాగింగ్ పనులు వేగవంతం చేయాలన్నారు. ఏవో లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

నేడు సావ్వాలో గడప గడపకు

డుంబ్రిగుడ: మండలంలోని సావ్వా పంచాయతీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ బాక ఈశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ హాజరుకానున్నారని, పార్టీ శ్రేణులు, అధికారులు హాజరుకావాలని ఆమె కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



పెదబిడ్డలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, తదితరులు



అరకులోయలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీడీవో నగేష్



ఇంజరిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న తహసీల్దార్ కృష్ణారావు తదితరులు

అరకులోయ రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో వివిధ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్టిఫికెట్లను త్వరితగతిన అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇందులో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని, దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అరకులోయ మండలంలోని ఇరగాయి, కొత్తభల్లుగుడ, పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో 1070 సమస్యలు పరిష్కరించినట్టు తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో నగేష్ చెపాపరు. సర్పంచ్‌లు కొర్రా రాధిక, మాదల బుట్కి, డీటీ దొన్ను తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని పెదబిడ్డ పంచాయతీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో 221 మందికి మంజూరైన వివిధ రకాల ధ్రువపత్రాలను ఎంపీపీ శెట్టి నీలవేణి అందజేశారు. జగనన్న సురక్షతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎంపీడీవో కుమార్, సర్పంచ్ పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతం ఇంజరిలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్.కృష్ణారావు, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, నాయకులు సూర్యనారాయణ, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని దార్రెల, జోలాపుట్టులో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచులు నీలకంఠం, నోయిన, పాండురంగస్వామి, గంగాధర్, ఎంపీటీసీలు కమల, మల్లికార్జున్, ఎంపీడీవో రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని కె.యర్రగొండలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్.శ్రీనివాసరావు, ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకట లక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీర్ల సుబ్బులక్ష్మి, సర్పంచ్ వెదుళ్ళ సత్యన్నారాయణరెడ్డి, ఈవోపీఆర్డీ మధుసూదనరాజు తదితరులు పాల్గొన్నారు. 370 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

ఎటపాక: మండలంలోని టీపీ వీడు, నందిగామలలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచ్‌లు ఇంగిలపు బేబి, దుర్గాలక్ష్మి, రాజులు, వీఆర్వో సావిత్రి, సూపరింటెండెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో 156 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



దార్రెలలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీడీవో రమేష్, నేతలు



కె.యర్రగొండలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నేడు నుర్మతిలో జగనన్న సురక్ష

జి.మాడుగుల: మండలంలో నుర్మతి సచివాలయంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి విచ్చేస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండంనాయుడు, ఉబ్బాసింగి ఎంపీటీసీ సభ్యుడు గబ్బాడి సన్యాసిదొర తెలిపారు.

కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుంచి సొలభం-1 సచివాలయం పరిధిలో ఎస్.పెతబయలు, కొత్తకుండలు, వనభరింగిపాడు, సొలభం కొత్తూరు గ్రామాల్లో నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

రోగికి ఆర్థిక సాయం



కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న శ్రీనుకు ఆర్థిక సాయమందిస్తున్న రఘునాథ్ తదితరులు

అరకులోయ టౌన్: అనారోగ్యంతో విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న అరకులోయ సీ-కాలనీకి చెందిన శ్రీనుకు స్థానిక వివేకానంద యువజన సేవా సంఘ సభ్యులు గురువారం ఆర్థిక సాయమందించారు. సంఘం గౌరవాధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు సమర్థి రఘునాథ్ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన శ్రీను కొద్ది రోజులుగా అనారోగ్యంతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నట్టు తెలుసుకొని, సంఘం తరపున ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకొచ్చామన్నారు. ఇందులో భాగంగా సంఘ తరపున సీకాలనీతో పలు ప్రాంతాల్లో విరాళాలు సేకరించినట్టు చెప్పారు. ఈ విధంగా సేకరించిన నగదు రూ.23,330లను కేజీహెచ్‌కు వెళ్లి శ్రీనుకు అందజేశామన్నారు.ఈ సందర్భంగా శ్రీను, అతని కుటుంబ సభ్యులు దాతలకు, సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆనంద్, సోమేశ్వరరావు, ముత్యాలు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.